క్లుప్తంగా

అయ్యప్పస్వామికి సూర్యకిరణాలు



ఉండవెల్లి: మండల కేంద్రంలోని మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో ఉత్తర నక్షత్రం జన్మ నక్షత్రం కావడంతో అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అమవాస్య రోజు ఆలయంలో స్వామి చేతికి సూర్య కిరణాలు తగలడంతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దామోదర్ రెడ్డి, అర్చకులు ఆంజనేయ శర్మ పాల్గొన్నారు.

ఆలయాల్లో అమావాస్య పూజలు



ధరూరు: మండలంలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి, అల్వలపాడు తెలుగోనిపల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, కోతుల గిద్ద అరణ్లేశ్వర స్వామి, ధరూరు ఆంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు.

ఆదిశిలా క్షేత్రంలో..



మల్దకల్: ఆదిశిలా క్షేత్రమైన స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం భక్తులు అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. సద్దలోనిపల్లి కృష్ణస్వామి, పాల్వాయి అడవి ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తమ కొత్త, పాత వాహనాలకు అర్చకులతో పూజలు చేయించారు. ఆయా ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, అర్చకులు నాగరాజుశర్మ, చంద్రశేఖర్‌రావు, అరవిందరావు, వాల్మీకి పూజారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



కేటీదొడ్డి: మండలంలోని వెంకటాపురంలో వెలసిన శ్రీ పాగుంట లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథోత్సవం నిర్వహించారు. ఆలయం వద్ద దాతలు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

ఎర్రవల్లి: ఇటిక్యాల మండలంలోని పెద్దదిన్నెలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త జయసింహ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జోగులాంబ ఆలయ చైర్మన్‌కు సన్మానం

శాంతినగర్: జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కొంకల నాగేశ్వరరెడ్డిని నాయకులు బుధవారం సన్మానించారు. కొంకలలోని చైర్మన్ స్వగృహానికి వెళ్లి పూలమాలలు, శాలువాలు వేసి అభినందించారు. బంగారు మహేశ్వర్‌రెడ్డి, యోగిరెడ్డి, కృష్ణారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, వెంకట్రాములు, వేణుగోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఎర్రవల్లి: మండల కేంద్రానికి చెందిన జోగుల సరస్వతి అలంపూర్ జోగుళాంబ దేవి ఆలయ పాలక మండలి సభ్యురాలిగా ఇటీవల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల వాసికి 5వ శక్తిపీఠమైన జోగుళాంబ ఆలయ కమిటీలో స్థానం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.



గట్టులో గాంధీ విగ్రహం దగ్గర నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్



అయిజలో గాంధీ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కోదండాపురంలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న నాయకులు



మాన్‌దొడ్డిలో గాంధీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న నాయకులు

మహాత్మాగాంధీకి ఘన నివాళి

- పట్టణాల్లో, గ్రామాల్లో ఘనంగా జయంతి వేడుకులు
- విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయుడు
- విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసిన నేతలు



తక్కశిలలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయుడు



గద్వాలలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత, నేతలు



అలంపూర్‌లో విగ్రహావిష్కరణలో సత్యశోధన బృందం, ఆర్యవైశ్య సంఘం నాయకులు



చిన్నతాండ్రపాడులో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గద్వాల పట్టణంలో బుధవారం గాంధీచౌక్‌లోని గాంధీ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత, మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వర్గానికి చెందిన నాయకులు చింతలపేట కాలనీలో నివాళులర్పించారు. బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, ఆవోపా నేతలు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని మదనపల్లిలోని ఎంపీఓ చంద్రకళ గాంధీకి నివాళులర్పించారు.

■ అలంపూర్ పట్టణంలో సత్యశోధక పాదయాత్ర బృందం సభ్యుడు సువార్చక విజయ్ కుమార్ వాసవి నిత్య అన్నదాన సత్రంలో గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గాంధీజీ ఆశయ సాధనకు కలిసికట్టుగా కృషి చేద్దామని మున్సిపల్ కమిషనర్ సరస్వతి అన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

గాంధీ విగ్రహావిష్కరణ

■ ఉండవెల్లి మండలంలోని తక్కశిల గ్రామంలో గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే విజయుడు ఆవిష్కరించారు. గాంధీ జీవితమే ఆదర్శమని, మనమందరం ఆయన చూపిన బాటలోనే నడవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

■ గట్టులో తహసీల్దార్ కార్యాలయం దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎంపీడీఓ చెన్నయ్య, పీఏసీఎస్ దగ్గర వెంకటేష్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ కేటీదొడ్డిలోని తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి డీటీ శివశంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

■ అయిజ మున్సిపాలిటీ, మండలంలోని వివిధ గ్రామాల్లో గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ మానవపాడు మండలంలో అధికారులు, నాయకులు గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

■ రాజోళి మండలంలోని మాన్‌దొడ్డిలో గాంధీజీ విగ్రహావిష్కరణ నిర్వహించారు.

■ శాంతినగర్‌లో వడ్డేపల్లి మున్సిపాలిటీ, మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి నివాళులర్పించారు.

■ ఉమ్మడి ఇటిక్యాల మండలం, కోదండాపురం, ఎర్రవల్లి కూడలిలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

■ ధరూరు మండలంలో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి ఎంపీపీ మంజుల, ఎంపీఓ సయ్యద్ ఖాన్‌లు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.



మదనపల్లిలో..



కేటీదొడ్డి తహసీల్దార్ కార్యాలయంలో..



ఉండవెల్లిలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



జూలెకల్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అధికారులు, ప్రజలు



ఎర్రవల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

లాల్ బహదూర్‌శాస్త్రికి ఘన నివాళి



గద్వాలటౌన్: భారతదేశ మాజీ ప్రధాని, దివంగత లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతిని రాజకీయ, వివిధ సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక రాజీవ్‌మార్గ్ రోడ్డులోని లాల్ బహదూర్‌శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత, మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి లాల్‌బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వేరువేరుగా పూలమాలలు వేశారు.

పీహెచ్‌సీలో స్వచ్ఛత హీ సేవ

శాంతినగర్: వడ్డేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బంది బుధవారం చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పీహెచ్‌సీ ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో ఏర్పడిన గుంతలకు ఎర్రమట్టితో పూడ్చించారు. దీంతో ఆయా కాలనీల ప్రజలు సంతోషం వ్యక్తంచేశారు.



పీహెచ్‌సీలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న సిబ్బంది

బంగారు పతకం సాధించిన విద్యార్థికి సత్కారం

అయిజ: మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన అమన్ పాషా సెప్టెంబర్ 30న హర్యానాలో నిర్వహించిన జాతీయ స్థాయి 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పథకాన్ని సాధించాడు. హైదరాబాద్‌లోని అకాడమిక్ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని బుధవారం హైదరాబాద్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ డీఎండీ తాహేర్ శాలువా, పూలమాలతో సత్కరించాడు. ఇప్పటి వరకు జాతీయస్థాయిలో నిర్వహించిన పరుగు పందెంలో నాలుగు బంగారు పతకాలు, రెండు వెండి పతకాలు సాధించడం గర్వకారణమని అభినందించారు.



ప్రత్యేక గ్రామసభలను విజయవంతం చేయండి



మేడికొండలో ప్రత్యేక గ్రామ సభను నిర్వహిస్తున్న అధికారులు

అయిజ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రత్యేక గ్రామ సభలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ వెంకటయ్య అన్నారు. మండలంలోని మేడికొండలో ఎంపీడీఓ వెంకటయ్య అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు కోసం అక్టోబర్ 2 నుంచి జనవరి 31 వరకు నిర్వహించనున్న ప్రజా ప్రణాళిక ప్రచార కార్యక్రమం ప్రత్యేక గ్రామ సభ ద్వారా ప్రారంభమైందన్నారు. గ్రామాభివృద్ధికి రక్షిత మంచినీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, ప్రాథమిక విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యవసాయం, పశుపోషణ, నీటివనరుల సంరక్షణ, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ కో ఆర్డినేటర్ పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన యువకుల అభినందనలు



వినయ్ సాగర్‌ను అభినందిస్తున్న మాజీ సర్పంచు, సగర సంఘం నాయకులు



ఉపాధ్యాయుడిగా ఎంపికైన శివసాయిప్రసాద్‌ను అభినందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గట్టు: గట్టుకు చెందిన ఇద్దరు యువకులు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన నేపథ్యంలో బుధవారం గ్రామస్తులు వారిని సన్మానించి, అభినందించారు. మండల కేంద్రానికి చెందిన దివంగత ఆర్ఎంపీ డాక్టర్ బస్వరాజు కుమారుడు శివసాయి ప్రసాద్ ఇటీవల డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. డ్రైవర్ నర్సింహులు కుమారుడు వినయ్‌సాగర్ ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో ఏఈగా ఎంపిక కావడంతో వారిని పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేష్, మాజీ సర్పంచ్ ధనలక్ష్మి, రిటైర్డ్ ఎంఈఓ సత్యనారాయణ, మాజీ సర్పంచు మోహన్‌గౌడు, కాంగ్రెస్ నేత రామకృష్ణారెడ్డి, బజారి, తదితరులు సన్మానించారు.

పేద కుటుంబాలకు బీఆర్‌ఎస్ అండ

- ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్: పేద కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఉండవెల్లి మండలంలోని మారమునగాలలో బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రూ. 2 లక్షల చెక్కును ఎమ్మెల్యే బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారమునగాల-1 గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గొల్ల వెంకట్రాముడు మృతి చెందినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ఉండటంతో రూ.2 లక్షల చెక్కును అతని భార్య లక్ష్మీదేవమ్మకు అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గజేందర్ రెడ్డి, నాయకులు వావిలాల రంగారెడ్డి, రఘు రెడ్డి ఉన్నారు.

ఎల్ఓసీ అందజేత

కర్నూల్‌లోని ఎమ్మెల్సీ క్యాపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎల్ఓసీ అందజేశారు. ఇటిక్యాల మండలం శాసనూలుకు చెందిన సుజాత వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. సుజాతకు ఆపరేషన్ కోసం సీఎం సహాయ నిధి ద్వారా రూ.1.50 లక్షల ఎల్ఓసీ వచ్చినట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు.

బాలల హక్కులు పరిరక్షించాలి



కేటీదొడ్డి: బాలల హక్కులను అందరూ పరిరక్షించాలని సీఆర్‌పీఎఫ్ కన్వీనర్ శ్రీపాదరెడ్డి అన్నారు. మండలంలోని గువ్వలదిన్నె పంచాయతీ కార్యాలయం ఎదుట బుధవారం ఎంవీఎఫ్ ఆధ్వర్యంలోని బాలల హక్కుల పరిరక్షణ సమితి సమావేశంలో మాట్లాడారు. బాలబాలికల పరిరక్షణకు ప్రభుత్వం పలు చట్టాలను అమలు చేస్తోందని, వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం బాలల హక్కుల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరికుమార్, ఎంవీఎఫ్ పౌండేషన్ సభ్యులు కిరణ్, అంగన్‌వాడి టీచర్లు ఉన్నారు.

అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా ఇస్మాయిల్



అలంపూర్: అలంపూర్ మున్సిపాలిటీకి చెందిన ఎండీ ఇస్మాయిల్‌ను రాష్ట్ర శాఖ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ బుధవారం భారత్ సంచార్ నిగం లిమిటెడ్(బీఎస్ఎన్ఎల్) ఈ ఉత్తర్వులు ఇచ్చినట్లు పేర్కొన్నా రు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవికి ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడుదాం



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

గద్వాల అర్బన్: ప్రజాస్వామిక తెలంగాణకోసం పోరాడుదామని టీపీఎఫ్ రాష్ట్ర కమిటీ బాధ్యులు శంకర ప్రభాకర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్మృతివనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజాఫంట్ ఏర్పడిన నాటి నుంచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం కీలక భూమిక పోషించిందన్నారు. ఈనెల 9న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజాఫంట్ ఆవిర్భావ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామికవాదులు, రైతులు, ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుభాన్, టీపీఎఫ్, విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు ఉన్నారు.

గట్టులో కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం



అలంపూర్‌లో కేవీపీఎస్ ఆవిర్భావ సభలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి

గట్టు: కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో జెండావిష్కరణ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మారెన్న జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మారెన్న మాట్లాడారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి కర్రెప్ప, సహాయ కార్యదర్శి బద్రి, శంకరన్న, ఆలూరు జమ్మన్న, తాయప్ప పాల్గొన్నారు.

గద్వాల అర్బన్: దళితుల సమస్యలపై కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నిరంతరం పోరాటం చేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు మారెన్న తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, కేవీపీఎస్ నాయకులు కర్రెప్ప, బద్రి, భీమన్న, హనుమంతు తదితరులు ఉన్నారు.

అలంపూర్: సమాజంలో సమానత్వం, కుల నిర్మూలన సాధనే కేవీపీఎస్ లక్ష్యమని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. అలంపూర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ వద్ద కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న, నాయకులు మౌలాలి, మద్దిలేటి, మునిస్వామి, రాము, బాష ఉన్నారు.

ఈజీఎస్‌ను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న ఎంఏఓ జనార్దన్

అయిజ: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి, ప్రత్యేక అధికారి జనార్దన్ తెలిపారు. బుధవారం మండలంలోని యాపదిన్నె, వెంకటాపురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఏఓ మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం 9 అంశాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈజీఎస్ పథకం కింద పంట పొలాల్లో వివిధ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులు వారి పొలాల్లో సర్వే నంబర్లు పాస్ బుక్‌ల వివరాలు ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు అందజేసి పొలాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రూ.5 లక్షల బీమాను అమలు చేయాలి

ధరూరు: గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల బీమాను అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తిక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ సిబ్బందితో ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్మికుడికి రూ.5 లక్షల బీమా, రూ.10 లక్షల ప్రమాద బీమా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు శంకర్, బతుకన్న, తోళ్ల సవారన్న, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు

అయిజ: మున్సిపాలిటీలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అమవాస్య రోజు బతుకమ్మ మొదటిరోజు వేడుకను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

